## నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన



# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

2వ పేజీలో...

నేపాల్ : నేపాల్ లో మళ్లీ భారీ భూకంపం సంభవించింది. మంగళవారం ఉదయం వచ్చిన ఈ భూకంపంలో ఇప్పటివరకు కనీసం 53 మంది మరణించినట్లు తెలుస్తోంది. చైనా అధికారిక మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మరో 62 మంది గాయపడినట్లు తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా నమోదైంది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆరుసార్లు భూమి కంపించడంతో ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం వల్ల ఎంత ఆస్తి నష్టం వాటిల్లిందనే విషయంపై స్పష్టత రాలేదు.

2వ పేజీలో...




## నేపాల్ లో భారీ భూకంపం.. 53 మంది మృతి

## ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం




### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగులకు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు.

-శామీర్ పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి...
-హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం...
-మెట్రో, ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మెట్రో డీపీఆర్లు పూర్తి చేయాలి



2వ పేజీలో...

## కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు



2వ పేజీలో...

## నేడు విశాఖకు ప్రధాని మోడీ



ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

## కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

2వ పేజీలో...



వాషింగ్టన్, జనవరి7 : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరి పాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బు ను వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం



### తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
### హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి7: భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

2వ పేజీలో...

-అడవులు, గుట్టలను వినియోగిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి
-జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



## అడవి, చెరువులే మన సంపాద

2వ పేజీలో...

పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
ప్రజల సమస్యలు తెలుసుకున్న చంద్రబాబు



## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ ప్రక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ ప్రక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు



చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి...**

తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాం తంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటా మని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమ నార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమ వారం లాంఛనంగా ధ్రువీకరించిం ది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు.అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ÷-లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్ గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి' అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టీ స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

**మొదటిపేజీ తరువాయి...**

విశాఖపట్టణం, యదార్థవాది ప్రతినిధి, జనవరి7: విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్ట్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందిం చవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమిషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ డా.హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

పొరుగుదేశాలైన చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి...**

**బ్లాక్ మెయిల్‌కు భయపడేది లేదు**
**తప్పలను ఎత్తి చూపుతూనే ఉంటాం**
**హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు**
**ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం**
**మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ**



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాల కు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీ శ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపు చ్చుకోని.. తమను మానసికంగా బల హీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారం టీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిం దని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరా బాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వా న్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపర చాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించా రు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసు లో అవినీతి జరిగిందని నిర్ధారించలే దు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవి నీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సు ప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హై కోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటేన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు. కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపో యింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు.

# డ్రైవర్ల అతి వేగంతోనే అధిక ప్రమాదాలు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలని జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి సురేష్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో హైటెక్ బస్టాండ్ వద్ద, ఐఎన్ టి యుసి సూర్యాపేట లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద వేరు వేరుగా క్యాబ్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని డబ్ల్యూహెచ్వో ద్వారా తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆ మరణాలను నివారించేందుకు రోడ్డు భద్రత వారోత్సవాలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోగా 6 లక్షల మంది వికలాంగులుగా మిగిలారని వీరంతా 35 సంవత్సరాల యువకులేనని అన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపవద్దని ఎక్కువగా ప్రమాదాలు అతివేగంతోనే జరుగుతాయని మద్యం సేవించి డ్రైవర్లు స్టీరింగ్ ముట్టుకోవద్దన్నారు. రోడ్ సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎం వి ఐ జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైవర్లకు ఓపిక ఉండాలని వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. వాహనాలు నడిపే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరిగిన టైర్లతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రయాణంలో పగిలే ప్రమాదం ఉందని దాంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముందుగా వాహనం ఎక్కి స్టీరింగ్ పట్టుకున్న వెంటనే సెంటర్ మిర్రర్ ను సరి చేసుకుంటే సైడ్ మిర్రర్స్ పై కాన్సన్ట్రేషన్ పెట్టకుండా వెనుక నుంచి వచ్చే వాహనాలు అన్ని కనిపిస్తాయని తెలిపారు. అలాగే వాహనాలకు సంబంధించి లోబీం ఐబీమ్ ను సమయానుకూలంగా వేసుకోవాలని లాంగ్ డ్రైవ్ చేసినప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్ర మత్తులో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయవద్దని నిద్రమత్తు పెను ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అనంతరం రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులతో పాటు, సీనియర్ డ్రైవర్ ముజ్జు బాయ్ ని పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించి రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశారు.

కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.






ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా, ఎక్కడైనా అవినీతిని ఉపేక్షించకూడదు. నిర్లక్ష్యంగా ఉంటే, అది వ్యవస్థలన్నింట్లో జొరబడి ప్రజలకు హాని చేస్తుంది. చాలామందికి అది తెలిసినా మిన్నకుండిపోతారు. 'మాకెందుకులే' అని రాజీపడిపోతారు. కానీ.. యూరప్ ఖండంలోని సెర్బియా దేశంలో ఇటీవల అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. దేశం యావత్ ఒక్కతాటిపైకి వచ్చింది. ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అసలు ఏం జరిగింది?సెర్బియా చాలా చిన్న దేశం. కోటి లోపు జనాభానే ఉంటారు. 20వ శతాబ్దం వరకు యుగోస్లేవియా భూభాగంలో కలిసి ఉంది. 2008 నుండి స్వతంత్ర హోదాని పొందింది. 2023 జనగణన ప్రకారం సెర్బియా జనాభా 66.2 లక్షలు. నవంబరు 1న సెర్బియా దేశంలోని 'నోవీ సాడ్' రైల్వే స్టేషనులో ఓ ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న స్టేషను రూఫ్ విరిగిపడి అక్కడికక్కడే 14 మంది చనిపోయారు. ఆ తరువాత కొన్ని రోజులకు చికిత్స పొందుతూ మరొకరు బలయ్యారు. వారంతా 6 నుంచి 74 ఏళ్ల లోపు వారు. ఈ ఘటనకు బాధ్యులుగా పరిగణించి ప్రభుత్వం గంటల వ్యవధిలో 13 మందిని అరెస్టు చేసింది. వారిలో ఆ శాఖ మంత్రి కూడా ఉన్నారు. అయితే విచారణ చేసిన తరువాత వారంతా బెయిల్‌పై బయటికి వచ్చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని గమనిస్తున్న ప్రజలు, ప్రభుత్వ తప్పిదాన్ని, దోషులను వెనకేసుకొచ్చిన వైనాన్ని తేలిగ్గా తీసుకోలేదు. నిర్మాణరంగంలో తిష్టవేసిన అవినీతిని రాజ్యమే పెంచి పోషిస్తోందని కళ్లెర్రజేశారు. వేలాదిగా రోడ్లపైకి వచ్చారు.

డిసెంబరు 22న ప్రజల పోరాటం తారస్థాయికి చేరుకుంది. 'నోవీ సాడ్' రైల్వే స్టేషనుకు నిరసనకారులు చేరుకున్నారు. రాత్రి సమయంలో ఫోన్ల లైట్లతో వీధులన్నీ వెలుగులు విరజిమ్ముతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అధ్యక్షుడు 'వ్యూసిక్ దొంగ' అని నినదించారు. 'మీరు దీనికి సమాధానం చెప్పాలి' అన్న ప్లకార్డులు ప్రదర్శించారు. పిల్లలతో సహా బాధితుల ఫొటోలను ప్రదర్శన ముందు భాగంలో ఉంచారు. 'మేమింకా రూఫ్ కిందే ఉన్నాం' అని బిగ్గరగా అరిచారు. 'మీ చేతులు రక్తంతో తడిసిపోయాయి' అని ఎర్ర రంగు పులుముకున్న చేతులను చూపించారు. 'రాజీనామాలు, జైలు, అరెస్టు' నినాదాలతో ఆ ప్రాంగణం మార్మోగిపోయింది.'అవినీతికి వ్యతిరేకంగా ఈ పోరాటం చేస్తున్నామ'ని గుమికూడిన వారందరూ ముక్తకంఠంతో చెప్పారు. ఆ నిరసనకారుల్లో సాధారణ పౌరులే కాదు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సెర్బియా పాపులర్ నటీనటులు, సాహిత్యకారులు ఉన్నారు. రాష్ట్రంలో మిగిలిన చోట్ల కూడా ఆ రోజు నిరసనలు జరిగాయి.నిరసనలను నిలిపివేయాలని పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. యువతకు విద్యా, ఉపాధిలో తాయిలాలు ప్రకటించారు. ప్రజానీకానికి సంక్షేమ పథకాల ఎర వేశారు. అవన్నీ నీటిమీద రాతలేనని, ఏ ఒక్కటీ ఆచరణ వీలుకాదని గ్రహించిన యావత్ దేశప్రజానీకం ఆదివారం రోజు పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపునిచ్చింది.

సంఘటన జరిగిన రోజు నుండి ఏడు వారాలుగా ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట నిరసనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా బుధవారం యూనివర్శిటీ విద్యార్థులంతా సుప్రీం కోర్టు వెలుపల నిరసనలు చేశారు. మరణించిన వారి సంస్మరణార్థం 15 నిమిషాల పాటు ట్రాఫిక్‌ని స్తంభింపజేశారు. అవినీతికి వ్యతిరేకంగా లక్షలమంది నిరసనల్లో పాల్గొనడం సెర్బియా చరిత్రలోనే మొదటిసారి అని మీడియా అభివర్ణించింది.ఒక చిన్న దేశంలోఅవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచంలో ఎంతోమందికి ఆదర్శం.

## రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : నర్సంపేట మండలం నాగూర్లపల్లె గ్రామం నుండి పర్శనాయక్ తండ నారాయణ తండా వరకు ఆర్, అండ్, బి నిధులతో ఎస్,టీ ఎస్,డి ఎఫ్ నిధులు 2 కోట్ల 50 లక్షల రోడ్డు శంకుస్థాపన శిలపలకాన్ని ప్రారంభించారు. అదే విదంగా పర్శనాయక్ తండాలో 3.50 వేల విలువగల వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సంచార చేపల వంటకాల వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రంలో డి, ఆర్ డి, ఓ, డి, ఎఫ్ , ఓ, డి, ఆర్, ఓ, ఏ ఎం, సీ, ఛైర్మెన్లు లతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ





ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి: 07 : సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్ర మాలతో క్యాలెండర్ను రూపొందించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డి.ఎం.సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ ఆసుపత్రులు

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : నర్సంపేట పట్టణంలో ప్రయివేట్ ఆసుపత్రుల యాజమాన్యం వైద్యం పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, సీ, పి, ఎం పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. మంగళ వారం నర్సంపేలో సతీష్ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చినటువంటి పెషేంట్లను రకరకాల టెస్టులు, స్కానింగులు ఏ చిన్న రోగం వచ్చిన అడ్మిట్ పేరుతొ అక్రమంగా ప్రజల వద్ద డాక్టర్లు పీజులు వసులు చేస్తున్నారని విమర్శించారు.అనేస్తేషియా పీజులు పెంచి ఆపరేషన్ చేసే పెషేంట్ల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్దంగా ఆసుపత్రులు నడుస్తున్నప్పటికి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహారిస్తున్నారని విమర్శలు చేశాడు. ఆసుపత్రులల్లో ఫైర్ సెప్టి నిబంధనలు సరిగలేవన్నారు. డాక్టర్లు రాస్తున్నటువంటి మందులుకూడా వాళ్ళు పెట్టుకున్నటువంటి మందుల షాపులో దొరికే విదంగా పక్కాప్లాన్తో ప్రజలను దోపిడీకి గురి చేస్తసున్నాని



అన్నారు. ఆర్.ఎం. పి లకు కమీషన్లు ఇస్తూ ప్రజలను నిట్టనిలువునా నిలువు దోపిడీ చేస్తూన్నా రని విమర్శించారు. ఐ, ఎం,ఏ డాక్టర్లు ఇప్పటికైనా అనేస్తేషియా పీజులు తగ్గించడంతో పాటు ఓ, పి పీజు తగ్గించాలని డిమాండ్ చేశాడు. లేదంటే ఆసుపత్రులముందు ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఎండీ ఫరిదా వజ్జంతి విజయ,బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నర్సింహా రాములు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి...
## మెప్మా పిడి వేణుమాధవ్..



జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్, లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సి ఎల్ ఆర్ పి లు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్దీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు. గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని, లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా



మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని, మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిధులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ, అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎమ్డీవో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కుప్పం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం



శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యవయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏపీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11-ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

# మెట్రోల డీపీఆర్లు పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్ లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్-మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని... అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం చేయాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ డిమాండ్

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, గాండ్ల మల్లేష్ లు ఆరోపించారు. చత్తీస్గఢ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడని అన్నారు. ఆదివాసుల పైన దళితుల పైన, మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని అన్నారు. 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని, ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని, సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని అన్నారు. గత ఏడాది ఫ్రాన్స్ కు చెందిన రిపోర్టర్ విత్‌ఔట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ లో 180 దేశాలకు గాను భారతదేశం 159 స్థానంలో ఉన్నదని, పత్రికా స్వేచ్ఛ తీవ్ర ఆందోళనకరంగా ఉన్న 31 దేశాల్లో భారత్ కూడా ఉండడం, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్లో ఈ పరిస్థితులు ఇబ్బందికరమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ది హిందూ ఎడిటర్ రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బురి, గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసలు బాసారని అన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని అన్నారు. ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన పైన జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: స్తానిక సింగరేణి అధికారుల నివాసం బంగ్లోస్ ఏరియా దుర్గామాత ఆలయం నందు ఆర్జీ. వన్ లేడిస్ క్లబ్ అద్వర్యంలో సాముహిక శ్రీ అనఘాష్టమి వ్రతం (నోము) వేణుగోపాల్ శర్మ మరియు ఆద్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఆర్జీ. వన్ ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మేడం మాట్లాడుతూ ఈ వ్రతం వలన ఆర్జీ. 1 ఏరియాలోని బంగ్లోస్ ఏరియా దుర్గామాత అమ్మవారి చల్లని దీవెనలతో అధికారులు ఉద్యోగులు అందరు కలిస్ మెలసి ఉండాలని అందరి మీదా కృప కటాక్షాలు కలగాలని తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరి మీదా ఉండి అందరు సుఖ సంతోషాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె హెచ్ ఎన్ గుప్తా, జీఎం భద్రత రాజీ రీజియన్, కిరణ్ రాజ్ కుమార్, ఏజంట్ చిలుక శ్రీనివాస్ ఎసియంవో, నాగేశ్వర్ రావు, సివల్ క్వాలిటి, సభ్యులు లలిత, రశ్మి, సూర్య లక్ష్మి, సుధరాణి, నిర్మల, చిలుక లక్ష్మి, స్వరూప శిరీష, రజిత, సురేఖ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు.ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన

**- స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం**
**- ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన**
**- సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్**

సదుపాయా లను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# పోలీసుల అదుపులో ఎంపీ అవినాష్‌రెడ్డి

పులివెందుల, యదార్థవాది ప్రతినిధి, జనవరి7: కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైకోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో పులివెందులలోని అతని ఇంటికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితో అసభ్యకర పోస్టులు పెట్టించారని రాఘవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. నవంబరు 8న నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో రాఘవరెడ్డి 20వ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ వ్యవహరిస్తున్నారు. రాఘవరెడ్డిని పోలీసులు అరెస్టు చేస్తారనే ప్రచారంతో వైకాపా కార్యకర్తలు భారీగా పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.





మహబూబ్ నగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : ఆలోచనలతోనే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, వీటిని గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రులతో పాటు గురువులేనని జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సేజ్ లోని ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలు మంత్రి తిలకించి విద్యార్థులను ఆవిష్కరణలు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మ ఆలోచనలకు పదను పెట్టి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోను సైన్స్ ప్రమోగశాలలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచం లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య ను అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారాన్ని అందించాలని సమాజానికి ఇవ్వాలన్న భావనను కలిగించాల్సిన అవసరముందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ఆవిష్కరణలు తనను ఎంతో అబ్బుర పరిచాయన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు రూపొందించారని ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ఆలోచనలకు పదను పెట్టి ప్రయోగాలు రూపొందించారని అన్నారు.మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నట్లు కలలు గనాలి కలలను సాకారం చేసుకోవాలి అని అన్నారు.యువ శాస్త్ర వేత్తలు ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణ కు దిక్సూచి కావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఏ.వి.యన్ రెడ్డి మాట్లాడుతు



అన్నారు.రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 33 జిల్లాల నుండి 861 ప్రదర్శనలు వచ్చాయన్నారు.విద్యార్థుల ఆవిష్కరులకు పెటెంట్ హక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రదర్శనలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శన చేస్తున్నట్లు,33 జిల్లాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు, ఉపాద్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు పాలమూరు జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అద్భుత ఆవిష్కరణలు వైజ్ఞానిక ప్రదర్శనలో ఆవిష్కృతం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఆద్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు రూపొందించిన డిజిటల్ కాంటెంట్ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మైనార్టి కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్, జిల్లా ఎస్పీ జానకీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సిద్దిపేట పురపాలక సంఘం కమిషనర్ అశ్రిత్ కుమార్ తో కలిసి పురపాలక సంఘం కార్యాలయంలో రెవెన్యూ, ట్రేడ్ లైసెన్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిమాండ్ కలెక్షన్ బ్యాలెన్స్ వివరాలను పరిశీలించి ఇంటి పన్ను వసూలు పైన రెవిన్యూ అధికారి, రెవిన్యూ గిర్ధవారిలతో ఒక్కో బిల్ కలెక్టర్ తో వారికి ఉన్నటువంటి వసూలు చేయాల్సిన పన్ను డబ్బులు వివరాలు ప్రతిరోజు ఎంత వసూలు చేస్తున్నారు, ఎందుకు ఇంకా మిగతా డిమాండ్ మిగిలి ఉంది అని ప్రశ్నించటం జరిగింది. మార్చి 31వ తేదీ వరకు ఇంటి పన్ను వసూళ్లకు సమయం ఉన్నందున మనకు ఉన్న ఈ తక్కువ సమయంలోనే త్వరితగతిన పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు బిల్ కలెక్టర్ వారిగా చేసినటువంటి పన్ను వసూలు వివరాలను అందజేయాలన్నారు. ఇంకా మిగిలినటువంటి పన్ను వసూలును మార్చి 31 వరకు మిగిలి ఉన్న రోజులకు విభజించుకొని ప్రతిరోజు టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణంలో వాణిజ్య వ్యాపారస్తుల వద్ద నుండి ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా పక్క ప్రణాళికతో చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పాత బకాయిలు, ప్రస్తుత బకాయిలు తప్పనిసరిగా వసూలు చేయాలన్నారు. సిద్దిపేట పుర ప్రజలు వాణిజ్య వ్యాపారస్తులు సైతం అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ ప్రేరణ, పృథ్వి, శ్రీకాంత్, బాలకృష్ణ, భారతీ, అజ్మత్ అలి బిల్ కలెక్టర్ లు, ట్రేడ్ లైసెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఇసుక డంపులకు ఎమ్మార్వో లదే బాధ్యత**

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : బీర్పూర్ మండలంలోని చిన్న కొలువై గ్రామం ఇసుక రిచ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.. మంగళవారం బీర్పూర్ మండలం చిన్న కొలువై గ్రామం లో ఉన్న ఇసుక రిచ్ ఎమ్మార్వో తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక డంపులను రెవెన్యూ ఎడి మైనింగ్ అధికారులు 118 ట్రాక్టర్ ట్రిప్పులను సేజ్ చేయడం జరిగిందని, అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని రెవెన్యూ మైనింగ్ అధికారులకు ఆదేశించారు.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని, స్థానిక తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని, అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత సమిష్టి బాధ్యత



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. జిల్లా ఆరంభం అయ్యే దగ్గరి నుండి ముగింపు ప్రాంతం వరకు పోలీస్, నేషనల్ హై వే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను గత సమావేశాలు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. జిల్లా మీదుగా వెళ్తున్న నేషనల్ హై వే ప్రధాన రహదారి మీద ఎక్కువ గా ప్రమాదాలు జరుగుతున్నాయని.. దీని పైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్ ప్రమాదాల పట్ల కాలేజ్ యాజమాన్యం యువత కి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే, పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యం

**-ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలన పై ధరణి,ల్యాండ్ కేసులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు, సంబంధిత అంశాలపై తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, సంబంధిత తాసిల్దార్లు పాల్గొన్నారు

## సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం ఎం వి ఎన్ భవన్ లో జరిగిన సిపిఎం టూ టౌన్ కమిటి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. గత సంవత్సరం రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. బిజెపి నాయకులు మహిళలను గౌరవించకపోను కించపరిచే విధంగా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రేగిపోయి దేశంలోని ప్రజాస్వామ్యాన్ని అపాశ్యం చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ మూల స్తంభాలను ధ్వంసం చేయాలని కుట్రపూరిత ఆలోచనలు చేస్తుందన్నారు. అడుగడుగునా మతోన్మాద భావజాలాన్ని నిప్పుకొని అంబేద్కర్ని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కూడా అమలు చేయాలని అన్నారు. పట్టణంలోని అనేక వార్డుల్లో రోడ్ల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అంతర్గత రోడ్లు సిసి రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న, ఉయ్యాల నగేష్ ముక్కెర్ల వెంకన్న కామ్రేడ్ శ్రీనివాస్ ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై ఐఓసీఎల్ మాక్ డ్రిల్




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కాసరబాద సమీపంలో ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎస్పీ రవి, జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డిలు హాజరై మాక్ డ్రిల్‌ను పరిశీలించి మాట్లాడారు. ఆయిల్ పైప్ లైన్‌లు వెళ్లే గ్రామాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రతి సంవత్సరం ఆయిల్ పైప్‌లైన్ వెళ్లే గ్రామాల ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించడం అవసరమన్నారు. ఐఓసీఎల్ ఇంచార్జ్ గోపాలకృష్ణ మూర్తి కూన మాట్లాడుతూ పారాదీప్–హైద్రాబాద్ పైప్‌లైన్ పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. సజాగ్ ప్రహరీ ప్రోత్సాహక పథకంపై వివరించారు. పైప్ లైన్ దొంగతనాలు, ఇతర నేర కార్యకలాపాలను నివారిం చేందుకు కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, ఐఓసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



-మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

-మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు

-ఆరు నెలలలో పురపాలక కార్యాలయం పూర్తి చేయాలి

-24 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 07: రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సంతోషంగా ఉన్నారని, రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్ అందించడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా క్రింద అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు పెంచుతున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని రాష్ట్ర

ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని పట్టణంలో పర్యటించి మంథని లో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్, పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్ , పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్ , లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగలేదని, ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు.మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, పెట్టుబడి సహాయం, రైతులు వివరాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్ లో సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయా శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య , ఈఈ సంపత్ , ఏఈ. మౌనిక , కౌన్సిలర్లు వికె రవి, చొప్పకట్ల హనుమంత రావు, నక్క నాగేంద్ర, కొట్టే పద్మా రమేష్, కుర్ర లింగయ్య ఇతర కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి7: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయ డంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగ ర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

## రోజూ ఉదయాన్నే టమాటా సూప్‌ను తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



చలికాలం చాలా మంది సహజంగానే తమ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే వేసుకునే దుస్తులతోపాటు తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. ఇక ఆహారాల విషయానికి వస్తే వారు సూప్‌లను బాగా తాగుతుంటారు. సూప్‌లను చలికాలంలో తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. దీంతోపాటు శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే చలికాలంలోనే కాకుండా ఇతర ఏ సీజన్‌లో అయినా సరే టమాటా సూప్‌ను తాగితే మనకు అనేక లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా టమాటా సూప్‌ను రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు తీసుకుంటే మంచిది. దీంతో అనేక పోషకాలను పొందవచ్చని, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. టమాటా సూప్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు అంటున్నారు.

**ఇమ్యూనిటీ పవర్..:** టమాటా సూప్‌లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఒక టమాటా ద్వారా మనకు సుమారుగా 7 గ్రాముల మేర కార్బొహైడ్రేట్లు, 2 గ్రాముల ఫైబర్, 1.6 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే టమాటాల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. దీంతోపాటు విటమిన్లు సి, కె, ఇ కూడా టమాటాల్లో సమృద్ధిగానే ఉంటాయి. అలాగే క్యాల్షియం, సెలీనియం, పొటాషియం అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇవన్నీ మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. మనకు రోగాలు రాకుండా చూస్తాయి. టమాటాలను ఉడకబెట్టడం వల్ల వాటిల్లో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ శాతం పెరుగుతుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి.

**గుండె ఆరోగ్యానికి..:** టమాటాల్లో ఉండే లైకోపీన్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. టమాటా సూప్ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సంబంధించిన సమస్యలను తగ్గిస్తుంది. టమాటా సూప్‌ను తాగుతుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి, మృదువుగా ఉంటుంది. చలికాలంలో టమాటా సూప్‌ను తాగితే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం తేమగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..:** టమాటాల్లో ఉండే లైకోపీన్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్ ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియో పోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. టమాటా సూప్ ను రోజూ ఉదయం తాగుతుంటే మలబద్దకం సమస్య ఉండదు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఈ సీజన్‌లో టమాటా సూప్‌ను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## చలికాలంలో షుగర్ పేషెంట్లు ఈ జాగ్రత్తలు మస్ట్‌గా తీసుకోవాల్సిందే..!




రోజురోజుకూ 'చలి' ముదురుతున్నది. ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల పిల్లల నుంచి పెద్దల దాకా ఇబ్బంది పడాల్సి వస్తున్నది. ఇలాంటి సమయంలో చక్కెర (షుగర్) వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ బాధితులకు చలికాలంలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, వాటిని అధిగమించకుంటే ఆరోగ్యం మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఉదయాన్నే చలిలో వ్యాయామం చేయడం పెద్దవాళ్లకు ఇబ్బందిగా ఉంటుంది. దాంతో శారీరక వ్యాయామం తగ్గి.. షుగర్ లెవల్స్ పెరుగుతాయి. ఇలాకాకుండా ఉండాలంటే.. ఇంట్లోనే యోగా, జుంబా డ్యాన్స్ లాంటి ఇండోర్ వ్యాయామాలు చేయడం మంచిది. తర్వాత ఎండ వచ్చాక నడకలాంటి చిన్నచిన్న వ్యాయామాలు చేయాలి. చలిగాలులకు చర్మం పొడిబారి.. దురద పుడుతుంది. అక్కడ చిన్నగా రుద్దినా పుండ్లుగా మారి.. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, చర్మాన్ని ఎప్పటికప్పుడు తేమగా ఉంచుకోవాలి. పుండ్లు పడ్డట్టుగా అనిపిస్తే.. వెంటనే చికిత్స తీసుకోవాలి. చలికాలంలో చెమట పట్టకపోవడం వల్ల మూత్రం ఎక్కువగా వస్తుంది. ముఖ్యంగా.. షుగర్ వ్యాధిగ్రస్తుల్లో ఈ సమస్య మరింత అధికంగా కనిపిస్తుంది. రాత్రిపూట మాటిమాటికీ మూత్ర విసర్జన కోసం వెళ్లాల్సి వస్తుంది. ఫలితంగా, నిద్ర కరువై.. ఒత్తిడికి గురవడం వల్ల కూడా చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం లాంటివి అలవాటు చేసుకోవాలి. ఇక దాహం వేయడం లేదని చలికాలంలో నీళ్లు తక్కువగా తాగుతుంటారు. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురై.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. అందుకే ప్రతిరోజూ తగినంత నీరు తాగాల్సిందే! శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి విటమిన్ సి అధికంగా ఉండే సిట్రస్‌జాతి పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

## మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు



**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి**

**మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, ధర హెచ్చు, తగ్గుదల, మిర్చి యార్డులో సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7: మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హెూం గార్డ్స్ కేటాయింపు,మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 80 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### స్థానిక 43 వ డివిజన్ లో సి సి రోడ్ ప్రారంభం



రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 రామగుండం ఎన్నికల సమయంలో ప్రచారంలో బాగంగా మన శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వీది లో ఈ రొజు మన రామగుండం ఎమ్మెల్యే ఆదేశాలతో ఈ రోజు స్థానిక 43 వ డివిజన్ లో 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్ వేయడం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఈ రోజు రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందిసందర్భంగా మాట్లాడుతూ ఇన్ని నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు 43 వ డివిజన్ ప్రజల పక్షాన కృత్షతలు తెలియజేసారు అదేవిధంగా రామగుండం నియోజకవర్గం లో ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్థానిక మంత్రివర్యులు శ్రీధర్ బాబు సూచనల సలహాలతో ఈ ప్రాంత శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారిదర్శకంగా వ్యవహరిస్తామన్నారు ఎమ్మెల్యే పరిపాలనలో ఎలాంటి అవినీతి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ధ్యేయం అన్నారు.అనంతరం బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ రోడ్డుకు సహకరించి వేడెల్పుకు సహకరించిన 43 వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు రామగుండం నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు రామగుండం నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు అదేవిధంగా గత పాలకులు చేయడం వలన రామగుండం నియోజకవర్గం వెనుకబడిన విషయం ప్రతి ఒక్కరు కూడా గమనించాల్సిన అవసరం ఉంది ఎన్నడూ లేని విధంగా నిరంతరం ప్రజల పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధిని ముందడుగులో నడిపిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగుస్వామి ,పాత పెల్లి ఎల్లయ్య ,ముస్తఫా 43 వ డివిసన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు రామస్వామి, రామకృష్ణ, స్వరాజ్ , అడప కృష్ణ,మంతెన శ్రీకాంత్,మరియు పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆదేశాలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగినది. అందులో భాగంగా ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులుగా పెద్ది కుమార్ ను నియమించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, సూచనలు, సలహాలతో ఇల్లందకుంట మండలంలో పార్టీ నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని పెద్ది కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో:- యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది శివ, జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఇల్లందకుంట ఉపాధ్యక్షులు గైకోటి రాజు, యువజన నాయకులు కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, ఏబూషీ అజయ్, పచ్చిమట్ల భాను, గూడెపు ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ, అనారోగ్యకరమైన మాంసం అమ్మితే కఠిన చర్యలు

బద్వేలు యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులో గల మటన్ షాప్ లను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ జంతువధశాల (ప్రైవేట్) నందు పరిశుభ్రంగా ఉంచాలని బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు మంగళవారం ఆయన మాంసము విక్రయించే దుకాణాలను పరిశీలించారు జంతువధశాల (ప్రైవేట్) నందు అపరిపరిశుభ్రంగా వుంది. వారం లోపు అంతా శుభ్రం చేసుకొని పరిశుభ్రం చేసుకోవాలన్నారు. అనారోగ్యకరమైన జంతుమాంసం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదు. అట్లు చేసిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. షాప్ ల యందు తప్పక కుండా మాంసం ధరల పట్టిక అమర్చవలెను. షాప్ ల యందు అపరిశుభ్రంగా వుంచుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చనిపోయిన జీవాలు, కోళ్ళు మాంసం మరియు అనారోగ్య కరమైన జీవాల మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షాప్ ల నుండి వచ్చే వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లో బయట వేయరాదు. వేసినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. షాప్ ల నుండి వచ్చే వ్యర్థాలు చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే వేయవలెను. శానిటేషన్ సెక్రెటరీ లు మటన్, చికెన్ షాప్ ల పై వద్ద ప్రత్యేక దృష్టితో పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాప్ ల ముందు అపరిశుభ్రత, ట్రాఫిక్ అంతరాయం, దుర్వాసన రావటం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనీ ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి. చికెన్ షాప్ ల దగ్గర గానీ మరియు లోపల గాని పరిశుభ్రంగా వుంచుకుంటూ దుర్వాసన రాకుండా చూడకుంటే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. లోడింగ్ అన్ లోడింగ్ చేయునప్పుడు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు. చికెన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ కి అంతరాయం కలిగేలా నిర్మాణాలు, బోర్డులు వున్నాయని గమనించి తక్షణమే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను అదేశించారు

ఆసీనులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వి సుబ్రహ్మణ్యం, సినిమా పాటల రచయిత అనంత్ శ్రీరామ్ లాంటి వాళ్లు వేదిక మీద నుంచి మాట్లాడారు. సాధారణంగా మతపరమైన సభలు హాజరైన వారి భక్తిప్రపత్తులను పెంచటానికో, నమ్మిన దేవుళ్లను, వారి బోధనలను స్మరించుకోవటానికో పరిమితమవుతాయి. ఈ 'హైందవ శంఖారావం' ఉద్దేశం అందుకు భిన్నమైనదని ఆ పేరులోనే స్పష్టంగా కనిపిస్తోంది. కాబట్టే, వచ్చిన వారిలో భక్తి ప్రపత్తులను పెంచటానికి కాకుండా ఇతర మతాల పైనా, వ్యవస్థలపైనా రెచ్చగొట్టే విధంగా వక్తలు తమ ప్రసంగాలు సాగించారు. హిందువులకు, హిందూ మతానికి ఇప్పటికిప్పుడు పెను ప్రమాదం ముంచుకొచ్చినట్టు, ఆ ప్రమాదం నుంచి హిందువుల ను రక్షించేందుకు తాము కంకణబద్ధులైనట్టు చెప్పుకొ చ్చారు. దేవాలయాల నిర్వహణకు సంబంధించి స్వాతంత్ర్యం తరువాత అమల్లోకి తెచ్చుకున్న చట్టాలను, విధి విధానాలను నిందిస్తూ మాట్లాడారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలనేది ఈ శంఖారావం ప్రధాన డిమాండు. దీనిచుట్టూ ఇంకో 11 డిమాండ్లు ఉన్నాయి. వీటిని ముందుకు తెస్తూ, పలువురు స్వామీజీలు అనేక అసత్యాలను వల్లించారు. చిన జీయరు స్వామి మాట్లాడుతూ, ఎన్ని నిముషాలు పూజ చేయాలో అధికారులే నిర్ణయిస్తే ఎలాగ? అంటూ ప్రశ్నించారు. దేవాలయాల్లో పూజలు, ఇతర కార్యకలాపాలకు సంబంధించి ఎక్కడా అధికారులు జోక్యం చేసుకోరు. ఆగమశాస్త్రమూ, స్థానిక సాంప్రదాయాలను బట్టి నిత్య సేవితాలు జరుగుతాయి. ఇతరత్రా సదుపాయాలను, ఏర్పాట్లను మాత్రమే ఆయా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులూ చూడడం చాలా కాలంగా వస్తోంది. దాదాపుగా ఇది రాజులు, జమిందార్ల కాలం నాటి పద్ధతే! అప్పుడైనా, ఇప్పుడైనా పోషణ, పర్యవేక్షణ పాలకులదే. 1987లో జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్ చేసిన సిఫార్సుల కారణంగానే హిందూ దేవాలయాలకు ఈ దుస్థితి



దాపురించినట్టుగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి ఎల్వి సుబ్రహ్మణ్యం వక్కాణించారు. వాస్తవానికి ఆనాడు దేవాలయాల్లో నెలకొని ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరిదిద్దటానికి ఎన్టీఆర్ ప్రభుత్వం జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ చల్లా కొండయ్య 1979 %-% 80 మధ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన హయాంలో అనేక ప్రజోపకరమైన తీర్పులు వచ్చాయనే పేరుంది. ఎమర్జన్సీ కాలంలో అక్రమ బనాయించిన అనేక కేసులను ఆయన కొట్టేశారు. రూ.12 కోట్ల నిజాం నగల కేసు విషయంలో మార్గదర్శకాలను రూపొందించారు. దేవదాయ ధర్మదాయ కమిషన్ ఛైర్మన్‌గా%ౌ% దేవాలయాల ఆస్తుల పరిరక్షణ, నిర్వహణపై ప్రభుత్వానికి పలు నిర్మాణాత్మక సూచనలు చేశారు. వాటి ఆధారంగా ఎన్టీఆర్ ప్రభుత్వం 1987లో దేవాదాయ చట్టాన్ని చేసింది. దేవాలయాల్లో వారసత్వ హక్కును రద్దు చేసింది. తిరుమల దేవస్థానంలో నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించింది. మిరాశి పేరుతో తిరుమల లడ్డూ ఆదాయం వ్యక్తులకు చేరకుండా అడ్డుకట్ట వేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని ఒక క్రమపద్ధతిలో వినియోగించటానికి వీలైన మార్పులు ఈ చట్టం ద్వారా వచ్చాయి. ఆ చట్టమే దేవాలయాలకు పెద్ద అడ్డంకి అని ఎల్వి సుబ్రహ్మణ్యం పేర్కొనటం ఎవరి ప్రయోజనాల కోసం? సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ, 75 ఏళ్ల సినీరంగం మొత్తం మీద విమర్శలు ఎక్కుపెట్టేశారు. తన తాజా రాతలపై తలెత్తిన విమర్శలను సైతం మరచిపోయి, గతించిన సినీ పెద్దలకు కూడా సుద్దులు చెప్పే సాహసానికి తెగించాడు. కర్ణుడి పాత్రను ఉదాత్తంగా తీర్చిదిద్దటాన్ని ఎద్దేవా చేశారు. తెలుగు నాట పౌరాణిక చిత్రాలను రూపొందించిన పెద్దలు కొన్ని సినిమాల్లో వర్తమాన జీవితానికి దోహదపడేలా సన్నివేశాలకు రూపకల్పన చేశారు. కాబట్టే మాయాబజార్, దానవీర శూరకర్ణ వంటి సినిమాలు ఎప్పుడు చూసినా ఆ సంభాషణల్లో, సన్నివేశాల్లో వర్తమానీయత గోచరిస్తుంది. 'దానవీర శూరకర్ణ' సినిమాలో పుట్టుక కారణంగా కర్ణుడిని ద్రోణాచార్యుడు హీనంగా మాట్లాడినప్పుడు- దుర్యోధనుడు పాత్రధారి, మహానటుడు ఎన్టీఆర్ చెప్పిన డైలాగులు ఇప్పటికీ కరతాళధ్వానాలు అందుకుంటాయి. వ్యాసభారతంలోని ప్రధాన, ఉప కథల్లో కనిపించే అనేక ఉదంతాలను ఉటంకిస్తూ, వర్ణాధిపత్యాన్ని చీల్చి చెండాడిన వైనం ఇప్పటికీ మనువాదులకు జీర్ణం కాదు. బహుశా అలాంటి ధోరణితోనే అనంత్ శ్రీరామ్ అంతగా ఆవేశపడ్డారు. భారత రామాయణ కథలు దేశంలోనూ, దేశం బయటా ఒకరి నుంచి ఒకరికి నోటి ద్వారానే ప్రచారం అయ్యాయని, తరువాతి కాలంలో రకరకాలుగా గ్రంథస్థం అయ్యాయని అనంత్ శ్రీరామ్‌కి తెలీదని అనుకోలేం. భారత ఉపఖండంలో 120కి పైగానే రామాయణ కథలు ప్రచారంలో ఉన్నాయి. అవి దేనికది ప్రత్యేకం తప్ప ఒకదానిని మరొకటి అవమానించటమో, తక్కువ చేయటమో కాదు. అనేక ద్వంద్వార్థ పాటలను ప్రస్తావిస్తూ, 'ఈ గురివిందా, నీతులు చెప్పేది?' అంటూ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంకా విశ్వహిందూ పరిషత్ నేతలు, ఇతరులు ఈ వేదిక పైనుంచి హిందువులను భయపెట్టి, రెచ్చగొట్టే విధంగా లవ్ జీహాద్ అంటూ అపోహలను గుప్పించారు. కలసి మెలసి జీవిస్తున్న చోట కులాంతర, మతాంతర వివాహాలు సహజం. కానీ, పరివార్ శక్తులు లవ్ జీహాద్ అంటూ చాలాకాలంగా దుష్ప్రచారం చేస్తున్నాయి. హిందూ యువతీ యవకులు నిరుద్యోగంతో నిర్వీర్యం అవుతున్నా, మహిళలు అకృత్యాలకు అన్యాయాలకు గురవుతున్నా, ధరలు పెరిగి జీవనం అస్తవ్యస్తం అవుతున్నా, రైతులు నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నా వారి పక్షాన నోరెత్తని విశ్వ హిందూపరిషత్ ఆలయాలను తమ గుప్పిట్లోకి తెచ్చుకోవటానికి నానా అబద్ధాలతో ఆరాటపడడం ఈ శంఖారావంలో స్పష్టంగా వినిపించింది. ఈ సభలో రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బిజెపి నుంచి ఎన్నికల్లో పోటీ చేసినవారూ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ రెచ్చగొట్టుడు శంఖమూదారో ఈ దృశ్యం చెప్పకనే చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లోని సామరస్యాన్ని దెబ్బ తీసి, మతోన్మాద శక్తులను అందలం ఎక్కించాలనేది ఈ పరివార్ పన్నాగం. రాష్ట్ర ప్రజలు ఆ పన్నాగాలను, ప్రయత్నాలను గుర్తిస్తారు.

## ఎన్ క్యూ ఏ ఎస్ లో అర్హత సాధించిన మోతే ఆరోగ్య ఉపకేంద్రం

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : మోతే ఆరోగ్య ఉపకేంద్రం జాతీయ ప్రమాణాలు(ఎన్ క్యూ ఏ ఎస్)పాటించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికిఅర్హత సాధించిన వైద్య సిబ్బంది కిజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ కొనియాడారు..స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎన్ క్యూ ఏ ఎస్ లో అర్హత సాధించిన కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మోతే ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది నిజిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సన్మానించారు. జాతీయ ప్రమాణాలు పాటించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి అర్హత సాధించిన వైద్య సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.. . ప్రజలకు మరింత సేవ చేయడానికి తగినంత నిధులు సమకూరేలా (ఎన్ క్యూ ఏ ఎస్) లో అర్హత సాధించారని ఇలాగే జిల్లాలో మరిన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్హత సాధిస్తే గనక తగినంత నిధులు విడుదలై ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చునని సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ. శ్రీనివాస్, డాక్టర్ అర్చన, డాక్టర్. జైపాల్ రెడ్డి వైద్యాధికారులు డాక్టర్. సతీష్ డాక్టర్ సౌజన్య,ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఎంఎల్ హెచ్ పి డాక్టర్ స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు జయమ్మ,రజిత ఆశా కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిద్దె తోట ను పరిశీలించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : భద్రాచలం మంగళవారం రాజరాజేశ్వరి దేవాలయం వీధిలో నివాసముంటున్న మొక్కల ప్రేమిఖులు దివ్య మాధవ రావు దంపతులు వివిధ రకాల పండ్ల మొక్కలు, కురగాయ మొక్కలు, పూలమొక్కలు వారి డాబా పై పెంపకం చేపట్టారు. ఎన్నో అరుదైన రకాలు ఎర్ర చింత, ఫిగ్ , ఫ్యాషన్ ఫ్రూట్, రెడ్ జామూన్ , తైవాన్ గోవా, సీడ్ లెస్ నిమ్మ , బే లీఫ్,కేరం బోలా , మలేషియన్ డ్రాగన్ మొదలగు రకాలు ఆన్లైన్ ద్వారా తెప్పించి సాగు చేస్తున్నారు. మిద్దె తోటల పెంపక%శ%లో ఎన్నో మెలుకువలు తెలుసుకొని అందరికీ ఆదర్శం గా నిలిచారు. వారే స్వయంగా కంపోస్టు ను తయారుచేసి మొక్కలకు వాడటం హర్శించ దగ్గ విషయం. హైదరబాద్ నుండి ఉద్యానశాఖ ఉన్నతాధికారులు కమిషనర్



జేడీలు , ఏడీలు చూసి ప్రశంసించారు. అదేవిధంగా గా నన్ను కూడా ఆహ్వానించి మిద్దె తోట ల పెంపకం, డ్రిప్ మొదలు విషయాలగురించి అడిగి తెలుసుకున్నారు. నాకు ఒక ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించారు. ఈ సందర్భగా డాక్టర్. గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కూరలు, ప%శ%డ్లు , కూరగాయలు మనమే పెంచుకొని వాడటంవలన ఎన్నో రకాల వ్యాధుల బారిన పడకుండా ఉపశమనం లభిస్తుంది. ఎన్నో పోషక విలువలు ఉన్న తాజా కూరలు తినటం ఆరోగ్యానికి మంచిది. మిద్దె తోటల గురించి ఆసక్తి ఉన్న వారు డాక్టర్ గొల్ల భూపతిరావునీ సంప్రదించగలరు.

# రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

### 65 ఐ.టి, రెండు పీఆర్ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి7 : తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

# బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !




ఢిల్లీ,:పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేద్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

## రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై దాడికి నిరసనగా రాస్తారోకో



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా పెద్దపల్లిలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అధికార మదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీధి రౌడీల్లా రెచ్చిపోతున్నారన్నారు. నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతాం అన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవ న్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఒల్లె తిరుపతి, వేల్పుల రమేష్, పేజర్ల రాకేష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, కుమార్, మామిడి ఉమేష్, ఆడెపు రమేష్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి సంపత్, అంజి, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తోడె వంశీకృష్ణారెడ్డి సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్**

**-వర్ధంతి సందర్భంగా క్రీడా సామాగ్రి అందజేత**



తాండూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : బెల్లంపల్లి మాజీ కౌన్సిలర్ తోడె వంశీకృ ష్ణారెడ్డి సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వంశీకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండలంలోని రేచీని గ్రామంలో ఆయన వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు పలు క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. క్రీడలు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకాగౌడ్, శ్రీకాంత్, షేక్ హైమద్, రమేష్ శ్రీనివాస్, కృష్ణ, లస్మక్క, మల్లక్క, శ్రావణ్, శివ, అశోక్, పర్వతాలు, సాయి, వినోద్, మనోజ్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్, శ్రీ శైలం బ్యారేజ్ లు డ్యామేజ్ లు

నల్గొండ, కర్నూలు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : రెండు తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వేలో పలుచోట్ల డ్యామేజ్ అయింది. ఇలా గుంతలు పడడం కలవరం కలిగిస్తోంది. దీంతో స్పిల్ వే పటిష్ఠతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీకేజీ ఆందోళన కలిగిస్తోంది. 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుంచి నీటి లీకేజీ జరుగుతోంది. గతేడాది సెప్టెంబరు 18న మొదటిసారి సన్నటి ధారగా లీకేజీ ప్రారంభమైంది. ఈ లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ డ్యామ్‌ని కేంద్ర జలసంఘం, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నిపుణుల బృందం పరిశీలించింది. సాగర్ డ్యామ్ ఇంజినీర్లు గతంలో ప్రతిపాదించిన సుమారు రూ. 160 కోట్ల రూపాయల పనులు, మరమ్మతులు ఎక్కడెక్కడ అవసరమవుతాయో ఆ టీమ్ పరిశీలించింది. ఈ పనుల్లో భాగంగా, డ్యామ్ స్పిల్ వే పటిష్ఠత, గ్యాలరీ, వాటర్ లీకేజీలకు సంబంధించిన జియోగ్రాఫికల్ విశ్లేషణ, మరమ్మతులు, డ్యామ్‌లో మట్టి పూడికతీతకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను కేంద్ర జలవనరుల శాఖకు అందజేయనున్నారు. మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని టీమ్ సాగర్‌లో పర్యటించింది. ఇదే బృందం శుక్రవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి, అక్కడి పరిస్థితులను కూడా అంచనా వేసింది.ఇక శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లీకవుతుండడం ఆందోళనకరంగా మారింది. నెల రోజుల నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంప్ మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యామ్‌లోకి నీటి మళ్లింపు కొనసాగుతోంది. పంపు మోడ్‌లో టర్బైన్ వేగంగా తిరుగుతుండటంతో.. డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ శ్లాబ్ నుంచి నీటి చుక్కలు ధారలా పడుతుండటంతో జెన్‌కో అధికారులు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే.. సర్జ్ ఛాంబర్, పెన్‌స్టాక్ గేట్లను మూసి వేసి, టర్బైన్‌లో నిలువ నీటిని పూర్తిగా తొలగిస్తే తప్ప లీకేజీ అవుతున్న ప్రాంతాన్ని గుర్తించే పరిస్థితి లేదంటున్నారు అధికారులు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాన్ని 24 ఏళ్ల క్రితం నిర్మించగా.. నీటి లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని కొందరు ఇంజనీర్లు, మాజీ ఉద్యోగులు చెబుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన కేంద్రం బృందం..దీనికి ఓ పరిష్కారం సూచించనుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాముల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపనుంది ఈ బృందం.

## ఆశారాం బాపుకు మధ్యంతర బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 7: ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపుకు సుప్రీంకోర్టు మంగళవారం మధ్యంతర బెయిల్ మంజూరీ చేసింది. ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో మార్చి 31వ తేదీ వరకు ఆయనకు బెయిల్ ఇచ్చారు. మెడికల్ గ్రౌండ్స్ మీద 86 ఏళ్ల ఆశారాం బాపుకు బెయిల్ ఇస్తున్నట్లు కోర్టు తెలిపింది. జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఆశారాం బాపు తరపున సీనియర్ న్యాయవాది దేవదత్త కమాత్ వాదించారు. ఆయనతో పాటు అడ్వకేట్లు రాజేశ్ గులాబ్ ఇనాందార్, శాశ్వత్ ఆనంద్ కూడా ఉన్నారు. ఆశారాం బాపు అసలు పేరు అసుమల్ సిరుమలాని హర్పలని. జోద్‌పూర్‌లోని అతన ఆశ్రమంలో ఓ టీనేజ్ అమ్మాయిని రేప్ చేసిన ఘటనలో అతన్ని అరెస్టు చేశారు.జోద్‌పూర్ కేసులో బెయిల్ దొరికినా.. మరో రేప్ కేసులో అతని పేరు ఉన్న కారణంగా ఇప్పుడే అతను జైలు విడిచి బయటకు రాలేరు. 2013లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ మహిళను కూడా లైంగికంగా వేధించినట్లు ఆశారాంపై ఆరోపణలు ఉన్నాయి.

## మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదు

**-రవాణా శాఖ అధికారి ఎంవిఐ కాసీం**

**-తాండూర్లో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు**



తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : మత్తు పానీయాలను సేవించకుండా వాహనాలను నడపాలని మంచిర్యాల రవాణా శాఖ అధికారి ఎంవిఐ కాసీమ్ అన్నారు.ఈ మేరకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా తాండూర్లో వారోత్సవ సమావేశాలకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐ సూర్య తేజ,హోమ్ గార్డ్ రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 7 : హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా భావించే హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వాలు ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని చూస్తున్నాయి. ఇప్పటికే నార్త్‌కు సంబంధించిన టెండర్లకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా రానే వచ్చింది. దీంతో ఈ ట్రిపుల్ ఆర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో కూడా ఉదారంగా ఉంటాలంటూ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రతినిధులు రైతులు, ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించాలని వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని హితవుపలికారు. ఓవైపు ట్రిపుల్ ఆర్‌కు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తూనే మరోవైపు దానికి అనుసంధానంగా ఉండే రోడ్ల నిర్మాణం, వాటికి అవసరమయ్యే భూసేకరణపై కూడా రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. హైదరాబాద్‌ను కలిపే 11 రోడ్లకు ఆంటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాలని ఆదేశించారు. దీని కోసం పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలన్నారు. హ్యామ్ అంటే... హైబ్రీడ్ యాన్యుటీ మోడల్‌ను హ్యామ్ అంటారు. ట్రిపుల్ విధానంలో ఇదో రకం అన్నమాట. అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా నిర్మించే వాటిని హ్యామ్ పద్దతిలో చేపడుతుంటారు. ముఖ్యంగా దేశంలోని జాతీయ రహదారులను ఈ హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నారు. ఒక ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం ఖర్చులో 40 శాతం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ముందుగానే చెల్లిస్తారు. ఇవ్వాల్సిన మిగతా డబ్బులను విడతల వారీగా పనులు చేసిన తర్వాత ఇస్తారు. ఇలా హైబ్రీడ్ విధానంలో చెల్లింపులనే హ్యామ్ విధానం అంటారు. ఇప్పటి వరకు భారత్‌లో అమలులో ఉన్న బీవోటి యాన్యుటీ, ఇఖఅ మోడల్‌ల మిశ్రమం. బీవోటి యాన్యుటీ విధానంలో ఓ ప్రాజెక్టును కాంట్రాక్టర్ పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత డబ్బులను విడతల వారీగా ఆరు నెలల్లో చెల్లిస్తారు. ఇఖఅ మోడల్‌లో ప్రభుత్వం నిర్మాణ ఖర్చు మాత్రమే భరిస్తుంది. టెక్నికల, సాంకేతిక సేవల ఖర్చు, యంత్రాల ఖర్చు మొత్తం కాంట్రాక్టర్ భరిస్తాడు. ప్రజాక్టు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది. ఇందులో ప్రైవేటు వ్యక్తుల పాత్ర చాలా తక్కువగా ఉంటుంది. ఈ రెండింటిని మేళవించే హ్యామ్ విధానం తీసుకొచ్చారు. దీని ప్రకారం మొదటి ఐదేళ్లలో వార్షిక చెల్లింపులు ద్వారా ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 40% వాటా చెల్లించేస్తుంది. డెవలపర్ పనితీరు ఆధారంగా మిగిలిన చెల్లింపు ప్రాజెక్టు తర్వాత చెల్లిస్తారు. మొదటి 40% చెల్లింపు ఐదు వాయిదాల్లో క్లియర్ చేస్తారు. మిగిలిన 60% ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత మొత్తంగా ఇచ్చేస్తారు. ఈ విధానంలో ప్రభుత్వం 40% మాత్రమే చెల్లిస్తుంది కాబట్టి నిర్మాణ దశలో డెవలపర్ మిగిలిన మొత్తానికి సర్దుకోవాల్సి ఉంటుంది. డెవలపర్‌కు తర్వతా ఎలాంటి రైట్ ఉండవు. ఇక్కడ ప్రయోజనం ఏంటంటే డెవలపర్‌కు తగినంత నగదును ముందుగా ఇస్తుంది. ఎక్కువ ఆర్థిక నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం లోకల్ రోడ్ల నిర్మాణానికి ఈ విధానాన్ని అనుసరించబోతున్నారు. మూడేళ్లలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని చెబుతున్న ప్రభుత్వం అందుకే సరైన విధానం హ్యామ్ పద్దతి అని భావిస్తోంది. ఈ విధానంలో అమరావతిలో కొన్ని ప్రాజెక్టులు చేపట్టారు. తర్వాత జగన్ సర్కారు కూడా తాగునీటి సరఫరా ప్రాజెక్టును కూడా ఈ విధానంలో చేపట్టింది. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టే జాతీయ రహదారులు తప్ప వేరే ఏ పెద్ద ప్రాజెక్టులు కూడా ఈ విధానంలో త్వరితగతిన పూర్తి కాలేదు. జాతీయ రహదారుల నిర్మాణానికి అనురి స్తున్న హ్యామ్ విధానాన్నే రాష్ట్ర రహదారులకు వర్తింపజేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. వరదలకు పాడైన రోడ్లు, శిథిలావస్థకు చేరిన వంతెనలు, రిపేర్లకు అవసరమైన నగదు విడుదల చేసి కేంద్రం రావాల్సిన నిధులను కూడా సాధించుకోవాలని సూచించారు.